నేటి కందం- నేటికి అందం

మానవతకు రూపమునిడు
దానమ్మైనట్టి రక్తదానపు ఘనతన్
మానితముగ వివరించుచు
నానుడి నొనరించె తారనాక శిబిరమే !!

(తారనాకలో గొప్పరక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానపు ఘనతను నేతలు వివరించారు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

కాళేశ్వరం బాంబు పెట్టి
కూల్చారనుడెందుకు
పార్టీ పరువు దీసుకుంటూ
పోగలరా ముందుకు
తమపాలనలోనే కదా
తప్పులతో కుంగినది
తప్పించుకుందామన్నా
తమనీడగా తప్పనిది



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 19-8-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :32 సంచిక:14 పేజీలు:6 వెల: రూ.1/-


## హైదరాబాద్‌లో వికలాంగుల కోసం ఉచిత శస్త్రచికిత్స వైద్య శిబిరం

**-వికలాంగులకు ఎలక్ట్రిక్ వాహనాలు, క్రచెస్, కాలిపర్లు, కృత్రిమ అవయవాలు, వాకర్లు వీల్‌చైర్‌లను పంపిణీ చేసిన గవర్నర్**

**-వికలాంగ సంక్షేమం,అభివృద్ధికి తగిన నిధులు సహాయక చర్యలు అందిస్తాం: మంత్రి అడ్లూరి**



హైదరాబాద్, ఆగస్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ బ్రాంచ్ ఆద్వర్యం లో వికలాంగుల ట్రస్ట్, బద్రి విశాల్ పనాలాల్ పిట్టి ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్, మహావీర్ విక్లాంగ్ సహాయత సమితి, డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్, రామ్‌దేవ్ రావు హాస్పిటల్ మరియు జనజాగృతి ట్రస్ట్ సహకారంతో, సోమాజిగూడలోని సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్‌లో గ్రాండ్ ఉచిత మెగా సర్జికల్ దిద్దుబాటు డ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ జీ హాజరై ఎలక్ట్రిక్ వాహనాలు, క్రచెస్, కాలిపర్లు, కృత్రిమ అవయవాలు, వాకర్లు మరియు వీల్‌చైర్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమ లో గౌరవ అతిథి గా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ,హైదరాబాద్ కలెక్టర్ హరిచందన గారు పాల్గొన్నారు. డిసేబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరయ్య గారు, రెడ్ క్రాస్ రాష్ట్ర అఖా శ్రీ రాములు ,ఎమ్మెల్యే కె. లక్ష్మారెడ్డి , రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ భీమ్ రెడ్డి , మరియు డాక్టర్ విజయ్ భాస్కర్ (ఆర్గనైజింగ్ చైర్మన్) కూడా హాజరయ్యారు. డాక్టర్ కీర్తన యాదవ్ (వ్యవస్థాపకుడు, డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్)× శిబిరాన్ని నిర్వహించడంలో మరియు వైద్య బృందాన్ని సమీకరించడంలో కీలక పాత్ర పోషించారు. ×గంగారామ్ (ఈఇఆ సంస్థ), శ్రీనివాస్ (వికలాంగుల నెట్‌వర్క్), నామా నాగేశ్వర్ మరియు కిరణ్ గుటికొండ× వివిధ ప్రాంతాల నుండి వికలాంగుల లబ్ధిదారులను సమీకరించడంలో మద్దతు ఇచ్చారు. అదనంగా, ×రెడ్ క్రాస్ బృందం నుండి విజయ మరియు అనురాధ× చాలా అంకితభావంతో పనిచేశారు. శిబిరం యొక్క ఇతివృత్తం - "వికలాంగతను సామర్థ్యంగా మార్చడం,900 మందికి పైగా లబ్ధిదారులు శిబిరంలో పాల్గొన్నారు, వారిలో 71 మంది వికలాంగులను శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ వికలాంగులకు పునరావాసం, వినోదం మరియు క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వికలాంగ వ్యక్తుల సంక్షేమం మరియు అభివృద్ధికి తగిన నిధులు మరియు సహాయక చర్యలు అందిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. శిబిరం ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్, శారీరక వైకల్యాలను సరిదిద్దడంలో సూక్ష్మ శస్త్రచికిత్సల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.

## మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదు

**-మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలి**

**-కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిసి రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన:సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ ఆగస్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిసి రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన చేస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోడీ, కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో వేదికగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని, బిసి రిజర్వేషన్లలో మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని సూచించారు. అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ లో ముస్లింలకు బిసి రిజర్వేషన్లను మోడీ తొలగించగలరా అని ప్రశ్నించారు. ముస్లిం వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బిసి రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ప్రధానిని కలిసి శుభాన్షు శుక్లా.. అభినందించిన మోదీ



న్యూఢిల్లీ, ఆగష్టు 18: ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా తన అంతరిక్షయానం గురించి ప్రధానికి వివరించారు. మోదీ శుక్లాను ఆలింగనం చేసుకొని అభినందించారు. ఆయన సాధించిన విజయాన్ని ప్రశంసించారు. అనంతరం శుక్లా తన అంతరిక్ష ప్రయాణం, అనుభవాలను మోదీకి చెప్పారు. శుక్లా ఆదివారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇస్రో చీఫ్ వీ నారాయణన్ సహా పెద్ద సంఖ్యలో జనం శుభాన్షు శుక్లాకు స్వాగతం తెలిపేందుకు వచ్చారు.

శుక్లా భార్య కామ్నా, కుమారుడు కియాష్ సైతం విమానాశ్రయానికి వచ్చారు. దాదాపు ఏడాది తర్వాత శుభాన్షు భారత్‌కు వచ్చాడు. ఐఎస్ఎస్‌ఐకు వెళ్లేందుకు అమెరికాలోనే దాదాపు ఏడాది పాటు శిక్షణ పొందాడు.

ఆక్సియం-4 మిషన్‌కు బ్యాకప్‌గా ఎంపికైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ సైతం శుభాన్షుతో కలిసి స్వదేశానికి చేరుకున్నాడు. శుభాన్షు సోమవారం ప్రధానిని మోదీని కలువగా.. ఆ తర్వాత తన స్వస్థలం లక్నోకు వెళ్లనున్నారు. ఆగస్టు 22-23 తేదీల్లో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఢిల్లీకి చేరుకుంటారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ చేసింది. శుభాన్షు భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఈ చర్చను చేపట్టింది. లోక్‌సభలో జరగనున్న చర్చ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడారు 2047 నాటికి చంద్రుడిపై కాలుమోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. ఆక్సియం మిషన్‌ల భాగంగా శుక్లా జూన్ 235న ఫ్లోరిడా నుంచి బయలుదేరి.. జులై 15న భూమికి తిరిగి వచ్చాడు. మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోజ్ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ)లతో కలిసి 18 రోజుల పాటు ఐఎస్ఎస్‌లో గడిపారు. మిషన్‌లో శుభాన్షు 60కి పైగా ప్రయోగాలు, 20 ఔట్రీచ్ సెషన్‌లను నిర్వహించారు.

## దివంగత నటుడు కోటా శ్రీనివాసరావు ఇంట్లో మరో విషాదం..

హైదరాబాద్, ఆగష్టు 18:దివంగత నటుడు కోట శ్రీనివాసరావు సతీమణి కోట రుక్మిణి హఠాన్మరణం చెందారు. అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందినట్టు సమాచారం.

ఇటీవలే కోట శ్రీనివాసరావు చనిపోవడంతో అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం మరింతగా క్షీణించినట్టు తెలుస్తోంది. రుక్మిణి వయస్సు 75 సంవత్సరాలు. ఈ(సోమవారం) మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రుక్మిణి కన్నుమూశారు. ఈ మేరకు కుటుంబసభ్యులు అధికారికంగా ప్రకటించారు.

ఇలా ఉండగా దివంగత నటుడు కోట శ్రీనివాసరావు(83) జులై 13 ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం స్మశానవాటికలో కోట అంత్యక్రియలు జరిగాయి.

1942 జులై 10వ తేదీన కృష్ణా జిల్లా కంకిపాడులో కోట జన్మించారు. 1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో ఆయన సినిమాల్లో అరంగేట్రం చేశారు. 750కి పైగా సినిమాల్లో కోట శ్రీనివాసరావు నటించారు.

నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు.

తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలోనూ నటించారు. ప్రతిఘటన సినిమాతో విలన్‌గా మంచి గుర్తింపు పొందారు. 2015లో కోట శ్రీనివాసరావు పద్మశ్రీ అవార్డు సైతం అందుకున్నారు. కోట 9 నంది అవార్డులు, సైమా అవార్డు అందుకున్నారు. కాగా, ఇప్పుడు కోట భార్య కూడా తనువు చాలించడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## రామంతాపూర్ గోకుల్‌నగర్‌లో ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి

**– మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా**

హైదరాబాద్ ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో రామంతాపూర్ గోకుల్‌నగర్‌లో నిర్వహించిన శోభాయాత్రలో విషాదం చోటు చేసుకుంది. రథానికి విద్యుత్ తీగలు తాకి ఆరుగురు మృతి చెందారు. శోభాయాత్ర మరికొంత దూరంలో పూర్తవుతుంది అనగా.. ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.

## బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం రేవంత్ రెడ్డి..



హైదరాబాద్, ఆగష్టు 18:బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. ఇవాళ(సోమవారం) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్? జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటపై కుట్రలు చేసిందని.. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి.

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించిందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలాశాసనమే అని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో తాము చేసి చూపించామంటూ గర్వంగా చెప్పారు సీఎం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించామని ధీమా వ్యక్తం చేశారు. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా ఉందని తేల్చామని తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధితోపాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారిందని, అందుకే దాన్ని సవరిస్తూ చేసిన ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని వెల్లడించారు. 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా సైతం చేశామని పేర్కొన్నారు. బహుజనుల కోసం తాము చేసిన ధర్నాకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఎందుకు రాలేదంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, నరేంద్ర మోదీ కాదా? అంటూ నిలదీశారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.. ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లో బీసీల్లో ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించగలరా? అంటూ సూటి ప్రశ్నలు వేశారు ముఖ్యమంత్రి. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయని, మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపైనే చూపాలని.. అంతేగాని ఆయన సిద్ధాంతాలపై చూపొద్దంటూ హితబోధ చేశారు. రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం తమ బాధ్యతని, సమస్య వచ్చినప్పుడు పోరాడేందుకు బహుజనుల నైతిక మద్దతు ఉండాలని కోరారు. విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుందని, నాణ్యమైన చదువు, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ఉద్ఘాటించారు. బహుజనులంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విగ్రహాలు అనేవి వర్ధంతులు, జయంతుల కోసం కాదని, వారి స్ఫూర్తిని రగిలించిందుకే అని చెప్పుకొచ్చారు. అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు రేవంత్.

## వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్, ఆగష్టు 18: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ , గాదిగూడ మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. నార్నూర్ నుంచి గాదిగూడ వెళ్లే ప్రధాన రహదారి ఖడ్కి, లోకరికే, ధాబాకే కల్వర్టులపై వరద ప్రవాహంతో ప్రయాణికులు, వాహన చోదకులు వరద నీరు తగ్గే వరకు నిరీక్షించాల్సి వచ్చింది. వాగులు వంకలు జలమయ్య మయ్యాయి.

పంట పొలాలలో భారీ వర్షపు నీరు చేరడంతో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షంతో ప్రజలు బయటకు రాలేకపోయారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసుల శాఖల అధికారులు కోరారు. గడిచిన 24 గంటల్లో ఇంద్రవెల్లిలో46.4 మి.మీ , ఉట్నూర్‌లో 48.2 మి.మీ, నార్నూర్‌లో 40.0 మి.మీ, గాదిగూడలో 52.88 మి.మీ వర్షపాతం నమోదయింది.

## కొనసాగుతున్న వరద ప్రవాహం..

అమరావతి, ఆగష్టు 18:ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింతగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జలాశయ అధికారులు 9 గేట్లను దాదాపు 10 అడుగుల మేర ఎత్తి, భారీగా వస్తున్న నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రస్తుతం జలాశయానికి 2,74,697 క్యూసెక్కుల వరదజలాలు చేరుతుండగా, 3,05,553 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రవాహానికి వదులుతున్నారు.

జూరాల, సుంకేశుల ప్రాంతాల నుంచి వరదలు కొనసాగుతుండటంతో, విడుదలైన నీరు నాగార్జునసాగర్ వైపు మళ్లుతోంది. శ్రీశైలం జలాశయ పూర్తి నిల్వ స్థాయి 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 881.70 అడుగుల వద్ద నమోదైంది.

మొత్తం నిల్వ సామర్థ్యం 215.708 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 197.4617 టీఎంసీల నీరు నిల్వగా ఉంది. ఇక కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.



శివనామస్మరణతో మార్మోగిన వేములవాడ..

## గుడికందులలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం

హైదరాబాద్, ఆగష్టు 18:తొగుట మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. బీఎస్సీ అగ్రికల్చర్ 4వ సంవత్సరం విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సుని (పీఆర్ఏ) రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ ఏఈఓ దేవేందర్ రెడ్డి, గ్రామ రైతుల నుండి సమాచారం సేకరించారు. గ్రామం సామాజిక, వనరుల పటాన్ని గీసి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కాలచక్రం, మాత్రిక్సీ ర్యాంకింగ్ , చపాతీ పాఠం, సీజనల్ కేలండర్‌తోపాటు వివిధ రకాల పంటల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్సీ తోర్నాల సైంటిస్ట్ పల్లవి, బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధవి , గుడికందుల ఏఈఓ దేవేందర్ రెడ్డి, అభ్యుదయ రైతులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. వ్యవసాయ సాగులో ఉన్న సమస్యలను, వాటిని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. గ్రామంలోని రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించారు.

# జూలై 2025లో 10 రాష్ట్రాలతో కలిసి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ 100% కంటే ఎక్కువ వినియోగదారుల కేసులను పరిష్కరించింది

న్యూఢిల్లీ, ఆగస్టు 18:దేశంలో వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో గణనీయమైన విజయంగా, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఔఅఆఖీఅ)తో పాటు పది రాష్ట్రాలు 2025 జూలై నెలలో 100 శాతానికి పైగా పరిష్కార రేటును నమోదు చేశాయి, ఈ కాలంలో దాఖలైన కేసుల సంఖ్య కంటే పరిష్కరించబడిన కేసుల సంఖ్య ఎక్కువగా ఉందని సూచిస్తుంది.

భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ డేటా ప్రకారం, ఔఅఆఖీఅ 122 శాతం పరిష్కార రేటును సాధించగా, తమిళనాడు 277 శాతం, రాజస్థాన్ 214 శాతం, తెలంగాణ 158 శాతం, హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ 150 శాతం, మేఘాలయ 140 శాతం, కేరళ 122 శాతం, పుదుచ్చేరి 111 శాతం, ఛత్తీస్‌గఢ్ 108 శాతం మరియు ఉత్తరప్రదేశ్ 101 శాతం నమోదు చేశాయి.

2025 జూలై 1 నుండి జూలై 31 వరకు ఉన్న డేటా విశ్లేషణ, దేశవ్యాప్తంగా వినియోగదారుల కేసుల మొత్తం పరిష్కారం 2024లో ఇదే కాలం కంటే గణనీయంగా ఎక్కువగా ఉందని వెల్లడించింది, ఇది వినియోగదారుల వివాదాల సకాలంలో మరియు సమర్థవంతంగా పరిష్కారం వైపు నిరంతర ప్రయత్నాలను నొక్కి చెబుతుంది.

ఈ సాధనకు తోడు, 2025 ఆగస్టు 6 నాటికి, ఎన్ఆర్ఐలతో సహా రెండు లక్షలకు పైగా వినియోగదారులు వ-జాగ్రతి ప్లాట్‌ఫామ్ ప్రారంభించినప్పటి నుండి దానిలో నమోదు చేసుకున్నారు మరియు ఈ సంవత్సరం మాత్రమే దీని ద్వారా 85,531 కేసులు దాఖలు చేయబడ్డాయి.

భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖకు చెందిన వినియోగదారుల వ్యవహారాల శాఖ, దేశవ్యాప్తంగా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారాన్ని మార్చడానికి తదుపరి తరం, ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా 2025 జనవరి 1న వ-ఏజీణతీతిబితిని ప్రారంభించింది. యాక్సెసిబిలిటీ, పారదర్శకత మరియు సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించబడిన ఈ ప్లాట్‌ఫామ్, ూఅఓా, వ-ఆజీజీనిప్రతిశ్రీ, ఔఅఆఖీఅ అఓూ మరియు ూాఔఈూఔఖ పోర్టల్ వంటి లెగసీ వ్యవస్థలను ఒకే సజావుగా ఇంటర్‌ఫేస్‌గా అనుసంధానిస్తుంది, వినియోగదారుల కోసం విచ్ఛిన్నతను తొలగిస్తుంది.

NCDRC మరియు మొత్తం 36 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో ఇప్పుడు పనిచేస్తున్న ఇ-జాగ్రతి , వినియోగదారులు మరియు న్యాయవాదులు ూఖ-ఆధారిత ప్రామాణీకరణ ద్వారా నమోదు చేసుకోవడానికి, భారతదేశంలో లేదా విదేశాలలో ఎక్కడి నుండైనా ఫిర్యాదులను దాఖలు చేయడానికి, ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో రుసుములు చెల్లించడానికి మరియు నిజ సమయంలో కేసు పురోగతిని ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఇ-జాగ్రతి దాని సమగ్ర, పౌర-కేంద్రీకృత డిజైన్‌కు ప్రత్యేకంగా నిలుస్తుంది, డిజిటల్ కేసు దాఖలు, డాక్యుమెంట్ మార్పిడి, వర్చువల్ విచారణలు, రియల్-టైమ్ ూఓా మరియు ఇమెయిల్ నవీకరణలు, బహుభాషా మద్దతు, చాట్‌బాట్ సహాయం మరియు దృష్టి లోపం ఉన్న మరియు వృద్ధ వినియోగదారులకు సహాయం చేయడానికి వాయిస్-టు-టెక్స్ట్ లక్షణాలను అందిస్తుంది. ఇది బార్ కౌన్సిల్ ఇంటిగ్రేషన్ ద్వారా కేసులను ట్రాక్ చేయడానికి, హియరింగ్ అలర్ట్‌లను స్వీకరించడానికి, డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేయడానికి మరియు ఆధారాలను ధృవీకరించడానికి న్యాయవాదులకు ప్రత్యేక మాడ్యూల్‌లను అందిస్తుంది, అయితే న్యాయమూర్తులు వేగవంతమైన, రిమోట్ విచారణల కోసం డిజిటల్ కేసు ఫైల్‌లు, స్మార్ట్ కోర్ట్ క్యాలెండర్‌లు, అనలిటిక్స్ డాష్‌బోర్డ్‌లు మరియు వర్చువల్ కోర్టు గదులను పూర్తి చేయడానికి సురక్షితమైన ప్రాప్యతను పొందుతారు, భౌతిక మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తారు.

# కాకరేపుతున్న అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయాలు

**-దమ్ముంటే తాడిపత్రికి రా.. తేల్చుకుందాం కేతిరెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి సవాలు**

తాడిపత్రి ఆగస్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అనంతపురం జిల్లా తాడిపత్రి లో జేసీ ప్రభాకర్ రెడ్డి వర్సెస్ కేతిరెడ్డి పెద్దారెడ్డి రాజకీయాలు కాకరేపుతున్నాయి. గత కొద్దిరోజులుగా కేతిరెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టకుండా.. జేసీ ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటూనే ఉన్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాలతో కేతిరెడ్డి తాడిపత్రికి వచ్చేందుకు యత్నించినప్పటికీ అది కుదరలేదు. జేసీ ప్రభాకర్ రెడ్డి పంతమే నెగ్గింది. ఈ నేపథ్యంలోనే దమ్ముంటే తాడిపత్రికి రా.. తేల్చుకుందాం అంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి సవాలు విసిరారు.కేతిరెడ్డి పెద్దారెడ్డిపై తనకు ఎలాంటి కక్ష లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కానీ ఆయన చేసిన దౌర్జన్యాలపై తాడిపత్రి ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆర్డర్ ఉంటే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి రావచ్చని తెలిపారు. అయితే గతంలో హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ టీడీపీ నాయకులను కేతిరెడ్డి తాడిపత్రిలోకి అనుమతించలేదని గుర్తుచేశారు. ఎన్ని కోర్టు ఆదేశాలు తెచ్చినా కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రావడానికి ఒప్పుకోమని ఆయన స్పష్టంచేశారు. ఆయన తాడిపత్రిలోకి రావడం కాదు.. ముందు ఆయన అక్రమంగా కట్టిన ఇంటి సంగతి చూసుకోవాలని హితవుపలికారు. అనవసరంగా పోలీసులపై ఆరోపణలు చేయవద్దని సూచించారు.కాగా, తిమ్మంపల్లి నుంచి తాడిపత్రికి వెళ్తున్న సమయంలో నారాయణరెడ్డిపల్లి వద్ద కేతిరెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆయన్ను అనుమతించలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కేతిరెడ్డి.. జేసీ ఆదేశాలను పోలీసులు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై మరోసారి హైకోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. పోలీసులకు జీతాలు ఇచ్చేది జేసీనా లేక ప్రభుత్వమా అని ప్రశ్నించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి చెప్పినట్లే పోలీసులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను పోలీసులు బేఖాతరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నేను ఫ్యాక్షనిజం చేయలేదని.. నన్ను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు.

# దేశవ్యాప్తంగా డిఎల్‌సి ప్రచారం 4.0 పై మార్గదర్శకాలను డాక్టర్ జితేంద్ర సింగ్ రేపు ప్రారంభించనున్నారు

న్యూఢిల్లీ, ఆగస్టు 18:గౌరవనీయ ప్రధానమంత్రి ఊహించినట్లుగా, పెన్షన్ ఉ పెన్షనర్ల సంక్షేమ శాఖ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల వ్యక్తిగత జ్ఞాపకాల ద్వారా భారతదేశ పరిపాలనా చరిత్రను నమోదు చేసే పనిని చేపట్టింది. దీనిని ఫలవంతం చేస్తూ, ఆనీఖఖచి మార్చి 2015లో 'అనుభవ్' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. ఇది పదవీ విరమణ చేసిన/విరమణ చేసిన ఉద్యోగులకు వారి కెరీర్‌లో వారు చురుకుగా పాల్గొన్న ఉత్తమ పద్ధతులు మరియు ఆవిష్కరణలతో సహా వివిధ ప్రభుత్వ విధానాల ప్రభావాన్ని పెంచడంలో వారి సహకారానికి సంబంధించిన సమాచారాన్ని తెలియజేయడానికి అవకాశాన్ని అందిస్తుంది.

ఈ సంవత్సరం పోర్టల్ 12,500 కంటే ఎక్కువ రచనలను ప్రచురించడం మరియు 78 అనుభవ్ అవార్డులను ప్రదానం చేయడంతో దాని అద్భుతమైన 10 సంవత్సరాలను జరుపుకుంటోంది.

ప్రస్తుత సంవత్సరంలో, జాతీయ అనుభవ్ అవార్డుల పథకం, 2025 కింద, 42 మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థల నుండి రచనలు ప్రచురించబడ్డాయి. మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు ప్రచురించిన దాదాపు 1500 రచనలలో, 15 రచనలను వివరణాత్మక పరిశీలన ప్రక్రియ ద్వారా శ్రమతో ఎంపిక చేశారు.

సిబ్బంది, పీజీ & పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ 11 మంత్రిత్వ శాఖలు లేదా విభాగాల నుండి 15 మంది అవార్డు గ్రహీతలను సత్కరిస్తారు. 04 అవార్డులతో అఖీఖఈ అత్యధిక ప్రాతినిధ్యం వహిస్తుంది, తరువాత 02 మంది నుండి అవార్డు గ్రహీతలు ఉన్నారు. మొదటిసారిగా, ప్రభుత్వ రంగ బ్యాంకు మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ , భూ వనరుల శాఖ మరియు జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఉద్యోగులు పోడియంను పూర్తి చేస్తున్నారు. అలాగే, ఈ సంవత్సరం మొత్తం అవార్డు గ్రహీతలలో 33% శాతం మహిళా ఉద్యోగులు, ఇది పాలనలో వారి పెరుగుతున్న భాగస్వామ్యం మరియు సహకారాన్ని సూచిస్తుంది.

అలాగే, గౌరవనీయులైన ఓూా డాక్టర్ జితేంద్ర సింగ్ 57వ ప్రీ-రిటైర్మెంట్ కౌన్సెలింగ్ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తారు, త్వరలో పదవీ విరమణ చేయబోయే 1,200 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు దీనికి హాజరవుతారు.

పెన్షన్ ఉ పెన్షనర్ల సంక్షేమ శాఖ దేశవ్యాప్తంగా, సుపరిపాలనలో భాగంగా, పదవీ విరమణ చేయబోయే అధికారులకు, పదవీ విరమణ ప్రక్రియలో సహాయం చేయడానికి ప్రీ-రిటైర్మెంట్ కౌన్సెలింగ్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తోంది. భారత ప్రభుత్వ పదవీ విరమణ చేసే ఉద్యోగుల ప్రయోజనం కోసం నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్, పెన్షనర్ల 'జీవన సౌలభ్యం' దిశలో ఒక విప్లవాత్మక అడుగు. ఈ వర్క్‌షాప్‌లో, పదవీ విరమణ చేసే ఉద్యోగులకు భవిష్య ద్వారా పెన్షన్ సకాలంలో చెల్లింపు మరియు ప్రాసెసింగ్ ఫార్మాలిటీలు, పెన్షనర్లకు అందుబాటులో ఉన్న అఉఊా ప్రయోజనాలు, అఖఇఔఉఖీంటా పోర్టల్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం, అనుభవ్ పోర్టల్, పెట్టుబడి ఎంపికలు మరియు ఆదాయపు పన్ను ప్రోత్సాహకాల గురించి అవగాహన కల్పిస్తారు.

అలాగే, 19 పెన్షన్ డిస్బర్సింగ్ బ్యాంకులు మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ పాల్గొనే బ్యాంకుల ప్రదర్శన కూడా నిర్వహించబడుతుంది. అన్ని పెన్షనర్లకు సంబంధించిన బ్యాంకింగ్ సేవలు పాల్గొనేవారికి అందుబాటులో ఉంచబడతాయి. పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ ఖాతా తెరవడం మరియు వారికి అనుకూలంగా ఉండే వివిధ పథకాలలో పెన్షన్ కార్పస్ పెట్టుబడిపై బ్యాంకులు కూడా మార్గనిర్దేశం చేస్తాయి.

ఈ కార్యక్రమంలో, 2025 నవంబర్‌లో దేశవ్యాప్తంగా డిఎల్‌సి ప్రచారం 4.0 సజావుగా మరియు సజావుగా నిర్వహించడానికి సమగ్ర మార్గదర్శకాలను కూడా విడుదల చేస్తారు. పెన్షనర్లు ఇప్పుడు తమ వార్షిక జీవిత ధృవీకరణ పత్రాలను మొబైల్ ఫోన్‌ల ద్వారా తమ ఇళ్లలోనే సమర్పించగలిగేలా వారి 'జీవితంలో సౌలభ్యాన్ని' తీసుకురావడంలో ఈ చొరవ కీలక పాత్ర పోషించింది.

# ఆత్మనిర్భర్ భారత్ కోసం ఆవిష్కరణలను నడిపించాలని శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఐఐటీ ఢిల్లీ విద్యార్థులకు పిలుపునిచ్చారు



న్యూఢిల్లీ, ఆగస్టు 18:కేంద్ర విద్యా మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీని సందర్శించారు, అక్కడ ఆయన అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టోరల్ విద్యార్థులతో పాటు ఆవిష్కర్తలు మరియు పరిశోధకులతో సంభాషించారు. ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ వినీత్ జోషి; ఐఐటీ ఢిల్లీ డైరెక్టర్ ప్రొఫెసర్ రంగన్ బ్యానర్జీ; మరియు విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఐఐటీ ఢిల్లీ సీనియర్ అధికారులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

సంభాషణ సందర్భంగా, ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా స్వావలంబన యొక్క ప్రాముఖ్యతను మంత్రి నొక్కి చెప్పారు. స్వావలంబన సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి, జాతీయ ప్రాధాన్యతలను నడిపించడానికి మరియు 2047 నాటికి 'సమృద్ధ భారత్' దార్శనికతను నెరవేర్చడానికి సమిష్టి చర్యను ప్రేరేపించడానికి ప్రస్తుత క్షణం ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

విద్యార్థుల కలలు, ఆకాంక్షలు, పరిశోధనా రంగాలు, వారు ప్రస్తుతం అనుసరిస్తున్న సాంకేతిక సుమహబూబ్‌నగర్, ఆగష్టు 18ూకు మరియు ప్రధానమంత్రి చెప్పిన సవాళ్లు మరియు అవకాశాలపై వారి దృక్పథాల గురించి మరింత తెలుసుకోవడానికి మంత్రి వారితో మాట్లాడారు. సామర్థ్యాలను పెంపొందించడం మరియు ఆవిష్కరణ స్ఫూర్తిని విస్తరించడంపై తన అభిప్రాయాలను కూడా ఆయన పంచుకున్నారు.

విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ముందుకు తీసుకురావాలని, సవాళ్లపై పనిచేయాలని మరియు ప్రతి రంగంలో మనం స్వావలంబన సాధించే వరకు ముందుకు సాగాలని మంత్రి ప్రోత్సహించారు. మన రాబోయే తరాలకు ఉజ్వల భవిష్యత్తును రూపొందించడానికి మరియు భారతదేశాన్ని పరిష్కారాల ప్రపంచ కేంద్రంగా స్థాపించడానికి భారతదేశం యొక్క ఆవిష్కర్తలు మరియు పరిశోధకులతో ప్రభుత్వం భుజం భుజం కలిపి నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఏ-2సృష్టించిన కంటెంట్ ఉన్న వ్యక్తుల సమూహంతో మాట్లాడే వ్యక్తి తప్పు కావచ్చు.

# కల్వర్టుపై పారుతున్న వరద ఉధృతి.. రాకపోకలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు

మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్నీ గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు పై పారుతున్న వరద నీటి ఉధృతి తగ్గే వరకు ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. సోమవారం కర్నీ గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టుపై పారుతున్న వరద నీటి ప్రవాహాన్ని ఆమె పరిశీలించారు.

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కర్నీ గ్రామానికి ఎగువ ప్రాంతంలో ఉన్న టేకుల పల్లి, రుద్ర సముద్రం, గొల్ల పల్లి గ్రామాల చెరువులు నిండి అలుగు పారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆయా చెరువుల అలుగు నీరు కర్నీ గ్రామ కల్వర్టుపై కి చేరి మోకాళ్ల లోతు వరకు ఉధృతంగా పారుతోందని, ఇలాంటి సమయంలో ప్రజలు ప్రమాదకరంగా పయనించడం క్షేమం కాదని తెలిపారు.

కల్వర్టుకు రెండు వైపుల సిబ్బందిని ఉంచి ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని ఎంపీడీవో రమేష్ ను ఆదేశించారు. విద్యార్థులు, వృద్ధులు వాగు దాటే ప్రయత్నం చేస్తుంటారని ఎట్టి పరిస్థితుల్లో అలా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అవసరమైన ప్రత్యామ్నయ చర్యలు చేపట్టాలని మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్‌కు సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఉన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడ చూసినా దర్శనమిస్తున్నమురుగు నీరు, చెత్త కుప్పలే

**-ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్**



హదరాబాద్ ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# కమిషన్ల కోసమే ప్రమోషన్ల నిలుపుదల

**-మంత్రి పేషీలో అడ్డంకులు సృష్టిస్తున్న ఓఎస్డీ**

**-బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచల యుగంధర్‌గౌడ్**



హైదరాబాద్, ఆగష్టు 18:ఎక్సైజ్ శాఖలో కమిషన్ల కోసమే ప్రమోషన్లు ఇవ్వకుండా కొందరు అధికారులు కుట్రలు చేస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ప్రమోషన్లు, బదిలీలతో సంతోషంగా ఉంటే ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు మాత్రం ప్రమోషన్లు, బదిలీలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు.

డీసీపీ గడువు ఈనెల 31వ తేదీకి ముగుస్తుందని, అంతలోపు పదోన్నతులు ఇవ్వకుంటే మళ్లీ ఏడాది సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మూడు డిపార్టుమెంట్లు వెరిఫై చేసి పంపి నెల రోజులు కావస్తున్నా మంత్రి ఓఎస్డీ అడ్డుపడుతున్నారన్న సమాచారం తమకుందన్నారు. డిప్యూటి కమిషనర్లు.. జాయింట్ కమిషనర్లుగా ప్రమోట్ అయితే అమ్యామ్యాలు రావని మంత్రి సంతకం కాకుండా ఓఎస్డీతో చెప్పిస్తున్నారన్నారు. ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ల రెండు, మూడు పోస్టులలో ఇన్‌చార్జిలుగా పనిచేస్తున్నారని అన్నారు.

ఇన్‌చార్జిలకు మేలు చేసేందుకు రూ.30 లక్షలు లంచంగా కూడా ఓఎస్డీ పుచ్చుకున్నట్లు అతనిపై ఆరోపణలు వినిపిస్తున్నాయని రాచాల ఆరోపించారు. రాబోవు కొంత టెండర్లలో డబ్బులు దండుకోవడం కోనమే ప్రమోషన్లకు అడ్డుతగులుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని జిల్లాల్లో ఇన్ని ఖాళీలుంటే కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఒక్క రోజులోనే ఫైల్‌లు క్లియర్ చేసి పంపిస్తుంటే మంత్రి పేషీలో మాత్రం నెలరోజులు కావస్తున్నా క్లియర్ చేయడంలేదన్నారు.

రంగారెడ్డి, ఖమ్మం, ఆదిలాబాద్ డిప్యూటీ కమిషనర్ల పోస్టింగ్‌లు సైతం నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఎనిమిదేళ్లుగా బదిలీలు జరగక ఎక్సైజ్ కానిస్టేబుళ్లు తీవ్ర మనోవేదనకు గురువుతున్నారని, సీఎం వరం ఇచ్చిన మంత్రి పేషీలో అడ్డంకులు సృష్టించడం తగదని ఓఎస్డీ తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్‌గౌడ్, గాలిగల్ల సాయిబాబా,మల్లేష్, దివాకర్‌గౌడ్, యశ్వంత్, నగేష్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసగాళ్ల నుంచి రూ.5489 కోట్ల స్వాధీనం.. వెల్లడించిన బండి సంజయ్

హైదరాబాద్, ఆగష్టు 18:సైబర్ మోసగాళ్ల నుంచి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించు కోవాలని అధికారులకు సూచించారు.

న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ కార్యకలాపాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ప్రాధాన్యత ను వివరించారు.

సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించే ప్రధాన కేంద్రంగా ఐ4సీ పనిచేస్తోందని తెలిపా రు.

సైబర్ మోసాల నియంత్రణలో భాగంగా తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రికి సంబంధిత శాఖ అధికారులు వివరించారు.

సైబర్ మోసాల బాధితుల నుంచి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

దీంతోపాటు 12 లక్షలకుపైగా సిమ్‌లు/మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు.

అలాగే రూ.4631 కోట్లు విలువైన మోసపూరిత లావాదేవీలను అడ్డుకోవడం జరిగిందని, అందులో భాగంగా 13.3 లక్షల మ్యూల్ అకౌంట్లను (సైబర్ మోసాల్లో డబ్బు తరలించడానికి వాడే బ్యాంకు ఖాతాలు) ఫ్రీజ్ చేసినట్లు వివరించారు.

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆరినేషన్ సెంటర్ లో భాగంగా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ , 1930 సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ , సైబర్ మల్టీ ఏజన్సీ సెంటర్, రిపోర్ట్ ఉ చెక్ సస్పెక్ట్ సౌకర్యం, సస్పెక్ట్ రిజిస్ట్రీ, సమన్వయ ప్లాట్‌ఫాం, సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్, సైబర్ కమాండోల ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర, రాష్ట్రా లతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, న్యా యమూర్తుల సామర్థ్యాల అభివృద్ధికి సైతం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడి యా, పత్రికలు, ప్రసార భారతి, ఆకాశవాణి ద్వారా సైబర్ మోసాలపై ప్రజ లకు విస్తృత అవగాహన కార్యక్ర మాల ను అమలు చేస్తున్నామని అందులో భాగంగా 1930 పేరుతో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి : ఎమ్మెల్యే మాధవరం



హైదరాబాద్, ఆగష్టు 18: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి సిండికేట్‌బ్యాంక్ కాలనీలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న కమ్యూనిటీహాల్‌ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూలేని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సేవలందించినట్లు తెలిపారు.

నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రధాన్యతను బట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ ఆశ, నాయకులు కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, మన్నె ఉదయ్ యాదవ్, హరినాథ్, కాలనీవాసులు మైపాల్‌రెడ్డి, కృష్ణయ్య, సత్యమూర్తి, మాధవరెడ్డి, బాలయ్య, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, అరవింద్, భాస్కర్, బిక్షపతి, భారతమ్మ, సంధ్యారాణి, జగదీశ్, పెద్దిరాజు, మురళి మనోహర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వధువు వివాహానికి వెస్సో ఆర్థిక సహాయం

హైదరాబాద్,ఆగస్ట్18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ; కుత్బుల్లాపూర్, సుభాష్ నగర్ నివాసి మసంగారు రామకృష్ణ చారి ఒక స్థానిక సంస్థలో హెల్పర్‌గా పనిచేస్తున్నారు. వారి కుటుంబం ప్రస్తుతం అద్దె లేని ఇంటిలో నివసిస్తూ, వాచ్‌మన్ గా సేవలు అందిస్తున్నారు. ఆయన భార్య ఆ ఇంటి యజమాని వద్ద పని మనిషిగా పని చేస్తున్నారు. ఆయనకు ఇద్దరు సంతానం; పెద్ద కుమార్తె స్నేహ(23) వివాహం ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్ లో జరిగింది. వరుడి కుటుంబం వివాహ ఖర్చులో సగభాగం భరిస్తామని అంగీకరించగా, మిగతా ఖర్చును వధువు కుటుంబం భరించవలసి ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా, తన కుమార్తె వివాహ నిర్వహణ కు ఆర్థిక సహాయం చేయవలసినదిగా రామకృష్ణ చారి స్థానిక కుత్బుల్లాపూర్ సంఘ నాయకులను సంప్రదించారు. సంఘ నాయకులు వారి అభ్యర్థనను వెస్సో ట్రస్టుకు సిఫారసు చేయగా, వెస్సో ట్రస్టీలు రామకృష్ణ చారి కి గౌరవ రాతల సహకారంతో 45,000/-ల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ స్నేహ వివాహానికి తగు ఆర్థిక సహాయం అందచేసి ఆశీర్వదించిన గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## గోల్కొండ కోటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలి

### - తెలంగాణ ప్రభుత్వానికి శివసేన డిమాండ్



హైదరాబాద్ ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి కార్యక్రమాన్ని బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబర్ పేట్ గౌడ సంఘం వద్ద నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గంగపుత్ర మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కొరకు పోరాడి 33 కోటలను జయించిన బహుజన చక్రవర్తి గోల్కొండ కోట పైన కూడా జెండా ఎగరేసినాడన్నారు. మొఘలుల మతోన్మాద మదాన్ని వంట్టికరిపించిన మహావీరుడు..తెలంగాణ ప్రజలపై ఔరంగజేబు అరాచక పాలనను అంతమొందించిన పరాక్రమవంతుడు..గొల్లకొండ పై తెలంగాణ పౌరుషాన్ని పొగరుగా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శతకోటి వందనాలు.అలాంటి మహనీయుని 100 అడుగుల విగ్రహాన్ని గోల్కొండ కోటలో ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఇందులో పాల్గొన్నవారు బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్. ఓంకార్ గౌడ్. శ్రీహరి గౌడ్. భాస్కర్ రెడ్డి. నర్సింగ్ ముదిరాజ్. రామకృష్ణ. రమేష్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భారీ వరదతో ఆరు రోజులుగా జలదిగ్బంధంలో ఏడుపాయల ఆలయం



ఏడుపాయల ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేయటంతో మంజీరానది ఉప్పొంగి ప్రవహిస్తున్నది.

దీంతో మెదక్ జిల్లా ఏడుపాయల ఆలయంలోని వనదుర్గ ఆనకట్ట వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. భారీ వరదతో ఆరు రోజులుగా ఏడుపాయల ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్నది . గర్భగుడి ముందున్న నదీపాయ అమ్మవారి పాదాలను తాకుతూ రాజగోపురం ముందు నుంచి నీరు ప్రవహిస్తున్నది. దీంతో రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట వైపు, గర్భగుడి వైపు భక్తులు వెళ్లకుండా పోలీసులు పహారా కాస్తున్నారు.

## ‘స్వస్త్ బాలక్, స్వస్త్ భారత్’ విజయవంతం చేయడంలో సెమినార్ కీలక పాత్ర పోషిస్తుంది: డాక్టర్ వందనా సిరోహా

న్యూఢిల్లీ, ఆగష్టు 18:ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠ్ (ఖీంఎ), ‘‘ఆయుర్వేదం ద్వారా పిల్లల వైద్యంలో అనారోగ్యం ఉ ఆరోగ్యం నిర్వహణ” అనే అంశంపై తన 30వ జాతీయ సెమినార్‌ను ఈరోజు న్యూఢిల్లీలోని లోధి రోడ్‌లోని స్కోప్ కాంప్లెక్స్ ఆడిటోరియంలో ప్రారంభించింది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ప్రముఖ ఆయుర్వేద పండితులు, పరిశోధకులు, అభ్యాసకులు మరియు విద్యార్థులను ఒకచోట చేర్చి సమగ్ర పిల్లల ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రారంభ సెషన్‌లో పద్మశ్రీ ఉ పద్మభూషణ్ అవార్డు గ్రహీత వైద్య దేవేంద్ర త్రిగుణ; అధ్యక్షుడు, పాలకమండలి, ఖీంఎ; ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) మంజూష రాజగోపాల; గురు, అఖీంఎ, పాలకమండలి సభ్యుడు వైద్య ముకుల్ పటేల్ మరియు ఖీంఎ, పాలకమండలి సభ్యుడు వైద్య రాకేష్ శర్మ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ (స్వతంత్ర బాధ్యత) కేంద్ర సహాయ మంత్రి శ్రీ ప్రతాపరావు జాదవ్ స్థిరమైన మార్గదర్శకత్వం ఆధారంగా, జాతీయ సెమినార్‌లో జరిగిన మొదటి రోజు చర్చలు ఆయుర్వేద జ్ఞానం పిల్లల ఆరోగ్య సంరక్షణకు కొత్త కోణాలను అందించగలదని పునరుద్ఘాటించాయి. ఆధునిక శాస్త్రీయ ధ్రువీకరణతో కాలానుగుణంగా పరీక్షించబడిన పద్ధతులను సమగ్రపరచడం నివారణ పిల్లల ఆరోగ్య సంరక్షణలో మాత్రమే కాకుండా, ఉద్భవిస్తున్న ఆరోగ్య సవాళ్లను సమగ్ర పద్ధతిలో పరిష్కరించడంలో కూడా సహాయపడుతుందని నిపుణులు నొక్కి చెప్పారు. ఈ జ్ఞానం యొక్క కలయిక స్థితిస్థాపకమైన మరియు ఆరోగ్యకరమైన తరాలను రూపొందించడానికి పునాదిగా ఉపయోగపడుతుంది.

''ఆయుర్వేదం ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతున్న సమాజానికి పిల్లల ఆరోగ్యాన్ని మూలస్తంభంగా ఉంచింది'' అని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ ప్రతాపరావు జాదవ్ ఒక లిఖిత సందేశంలో అన్నారు. ఈ జాతీయ సెమినార్ పిల్లల సంరక్షణలో అనారోగ్య నిర్వహణ మరియు వెల్నెస్ ప్రమోషన్ రెండింటికీ ఆయుర్వేదం యొక్క సమగ్ర విధానాన్ని హైలైట్ చేయడానికి ఒక సకాలంలో చొరవ. ఇక్కడ జరిగే చర్చలు ఆయుర్వేదం ద్వారా పిల్లల ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి, వైద్యులు, పరిశోధకులు మరియు విద్యార్థులను సుసంపన్నం చేస్తాయి.”

యోగా మరియు ఆయుర్వేదాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్నతీకరించినందుకు ప్రధానమంత్రి మోడీ నాయకత్వాన్ని వైద్య దేవేంద్ర త్రిగుణ ప్రశంసించారు మరియు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించినందుకు ఆర్‌ఏవిని ప్రశంసించారు. ఆయుష్ రంగాన్ని బలోపేతం చేయడంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సహకారాన్ని ఆయన గుర్తించారు.

ప్రొఫెసర్ (డాక్టర్) మంజుషా రాజగోపాల ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రారంభం నుండి ప్రజల విశ్వాసంలో అపారమైన వృద్ధిని సాధించిందని హైలైట్ చేశారు. బలమైన ప్రభుత్వ మద్దతు మరియు ఆయుష్ నిపుణుల అంకితభావానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఖీంఎ డైరెక్టర్ డాక్టర్ వందన సిరోహా తన ప్రసంగంలో, “స్వస్థ్ బాలక్, స్వస్థ్ భారత్” అనే దార్శనికతను సాకారం చేసుకోవడంలో సెమినార్ యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు మరియు పిల్లల సంక్షేమానికి ఆయుర్వేద శిశువైద్య శాఖ కౌమర్భృత్య యొక్క సమగ్ర విధానాన్ని నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో పిల్లల ఆయుర్వేదంలో కీలక విజయాలను సూచించే సావనీర్ మరియు పరిశోధన పోస్టర్‌లను కూడా ఆవిష్కరించారు.

1వ రోజు ముఖ్యాంశాలు:–

పిల్లల ఆయుర్వేదంలో ఆధారాల ఆధారిత విధానాలను హైలైట్ చేసే శాస్త్రీయ ప్రదర్శనలు

యువ పండితులు మరియు అభ్యాసకులచే వినూత్న పరిశోధనలను కలిగి ఉన్న పోస్టర్ సెషన్‌లు

నివారణ మరియు ప్రోత్సాహక పిల్లల ఆరోగ్య సంరక్షణపై ఇంటరాక్టివ్ సంభాషణలు.

## షాకింగ్.. మార్నింగ్ వాక్ చేస్తున్న మహిళల్ని ఢీ కొట్టిన రైలు

న్యూఢిల్లీ, ఆగష్టు 18: అస్సాంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఉదయం నడకకు వెళ్లిన ముగ్గురు మహిళలను రైలు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో వారు ప్రాణాలు కోల్పోయారు. అస్సాంలోని బాముని గావ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోకో గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు ఇవాళ ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. ఈ క్రమంలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో పూరి ఎక్స్‌ప్రెస్ రైలు వారిని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బాధిత మహిళలను రూమి దాస్ (55), కొరాబి మాలు (60), ఉత్తర దాన్ (60)గా గుర్తించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఊబకాయం & మధుమేహాన్ని ఎదుర్కోవడానికి మందులే కాదు నివారణ కూడా కీలకం: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 18:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్, పిఎంఒ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు ప్రముఖ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ అంబ్రిష్ మిథల్ శ్రీ శివమ్ విజ్ తో కలిసి రచించిన “ది వెయిట్ లాస్ రివల్యూషన్ – వెయిట్ లాస్ డ్రగ్స్ అండ్ హౌ టు యూజ్ దెమ్” పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ ప్రముఖురాలు షర్మిలా ఠాగూర్ మరియు మీడియా దిగ్గజం శోభన భారతీయ హాజరయ్యారు.

భారతదేశంలో ఊబకాయం మరియు సంబంధిత జీవక్రియ రుగ్మతలు పెరుగుతున్న సమయంలో ఈ పుస్తకం వచ్చిందని స్వయంగా మెడిసిన్ ప్రొఫెసర్, ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ మరియు అనేక పుస్తకాల రచయిత డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అవగాహన మరియు సరైన రకమైన సమాచారాన్ని ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, తప్పుడు సమాచారం పట్ల ఆయన హెచ్చరించారు.

ఒకప్పుడు ప్రపంచ మధుమేహ రాజధానిగా పిలువబడే భారతదేశం ఇప్పుడు ఊబకాయ రాజధానిగా కూడా అభివృద్ధి చెందుతోందని, బాల్య ఊబకాయంలో ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో ఉందని ఆయన నొక్కి చెప్పారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ తన ప్రసంగంలో, ఊబకాయం మరియు డయాబెటిస్ మెల్లిటస్, డిస్లిపిడెమియా, హైపర్‌టెన్షన్, కరోనరీ హార్ట్ డిసీజ్ మరియు ఫ్యాటీ లివర్ డిసీజ్ వంటి సంబంధిత జీవక్రియ రుగ్మతల పెరుగుతున్న ఆరోగ్య సవాలును హైలైట్ చేశారు. ఈ సమస్యల గురించి దేశవ్యాప్తంగా అకస్మాత్తుగా మేల్కొలుపు వస్తోందని మరియు అశాస్త్రీయమైన డైట్ చార్టులు మరియు ఫ్యాషన్ నియమాల ద్వారా తప్పుడు సమాచారం అదుపు లేకుండా వ్యాప్తి చెందకుండా జాగ్రత్త వహించాలని ఆయన ఎత్తి చూపారు.

ఆహార ప్రిస్క్రిప్షన్లు ఎల్లప్పుడూ ఆహారం తీసుకోవడం యొక్క పరిమాణం, నాణ్యత మరియు పంపిణీ యొక్క శాస్త్రీయంగా ధృవీకరించబడిన సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడాలని మంత్రి నొక్కి చెప్పారు.

”భారతీయ రోగులకు భారతీయ డేటా” అవసరాన్ని నొక్కి చెబుతూ, కేంద్ర ఊబకాయం – ఉదరం చుట్టూ కొవ్వు నిక్షేపణ – పాశ్చాత్య జనాభా కంటే భారతీయులకు చాలా తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని మంత్రి గమనించారు. “కొన్నిసార్లు నడుము చుట్టూ ఒక సాధారణ అంగుళం టేప్ కల్పిత బిఎంఐ చార్ట్ కంటే అర్థవంతంగా ఉండవచ్చు” అని ఆయన వ్యాఖ్యానించారు. జీవనశైలి జోక్యాల ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కిచెప్పారు, క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల టైప్-2 డయాబెటిస్ సంభవం 40% వరకు తగ్గుతుందని చూపించే భారతీయ అధ్యయనాలను ఆయన ప్రస్తావిస్తూ. సమగ్ర పరిష్కారాలను అందించడానికి జీవనశైలి మార్పు, ఆధునిక వైద్యం మరియు సాంప్రదాయ పద్ధతులను మరింత సమగ్రపరచాలని ఆయన కోరారు.

బరువు తగ్గించే ఔషధాలైన ఓజెంపిక్ మరియు మౌంజారో వంటి వాటి గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ అనుభవం ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, క్లినికల్ ఫలితాలు రావడానికి దశాబ్దాలు పడుతుందని ఆయన అన్నారు. భారతదేశంలో శుద్ధి చేసిన నూనెల ఎపిసోడ్‌తో సమాంతరంగా, తొందరపాటు నిర్ణయాలు తప్పుదారి పట్టించవచ్చని ఆయన అన్నారు.

తన ప్రసంగాన్ని ముగించిన డాక్టర్ జితేంద్ర సింగ్, ముఖ్యంగా భారతదేశ యువ జనాభా దృష్ట్యా నివారణ-ఆధారిత వ్యూహాలకు పిలుపునిచ్చారు. 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న జనాభాతో, జీవనశైలి వ్యాధుల వల్ల దేశం తమ సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి అనుమతించదని, అందువల్ల, భవిష్యత్ ఆరోగ్య కార్యక్రమాలన్నింటికీ నివారణ ప్రధాన స్రవంతి కావాలని ఆయన నొక్కి చెప్పారు.

మార్క్ ట్వైన్‌ను ఉటంకిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ “ఆర్థికశాస్త్రం ఆర్థికవేత్తకు వదిలివేయలేని చాలా తీవ్రమైన అంశం'' అని వ్యాఖ్యానించారు, అదే విధంగా, మధుమేహం మరియు ఊబకాయం డయాబెటాలజిస్ట్‌కు మాత్రమే వదిలివేయలేని చాలా తీవ్రమైనవి అని అన్నారు. సామూహిక అవగాహన లేకపోతే, ఈ జీవనశైలి వ్యాధులను ఎదుర్కోవడంలో సరైన ఫలితాలను సాధించలేమని ఆయన నొక్కి చెప్పారు.

## భారీ వరదతో ఆరు రోజులుగా జలదిగ్బంధంలో ఏడుపాయల ఆలయం

ఏడుపాయల ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేయటంతో మంజీరానది ఉప్పొంగి ప్రవహిస్తున్నది.

దీంతో మెదక్ జిల్లా ఏడుపాయల ఆలయంలోని వనదుర్గ ఆనకట్ట వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. భారీ వరదతో ఆరు రోజులుగా ఏడుపాయల ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్నది. గర్భగుడి ముందున్న నదీపాయ అమ్మవారి పాదాలను తాకుతూ రాజగోపురం ముందు నుంచి నీరు ప్రవహిస్తున్నది. దీంతో రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట వైపు, గర్భగుడి వైపు భక్తులు వెళ్లకుండా పోలీసులు పహారా కాస్తున్నారు

## బేతిగల్‌ను సందర్శించిన వైద్యాధికారులు.. రక్తనమునాల సేకరణ

కరీంనగర్, ఆగష్టు 18: వీణవంక, ఆగష్టు 18: వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో జాండీస్ (పచ్చకామెర్లు) వ్యాధి వ్యాప్తి చెందడంతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణతో పాటు పలువురు అధికారులు గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ వైరల్ ఫీవర్, జండీస్ వచ్చిన వారితో అధికారులు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వీణవంక పీహెచ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి రోగులు వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్లను పరిశీలించారు.

వరంగల్ రీజినల్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీ అధికారి డాక్టర్ కృష్ణారావు గ్రామంలోని వాటర్ ప్లాంట్లతో పాటు మిషన్ భగీరథ మంచినీటి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కలుషితమైన నీటిని తాగకుండా వేడివేడి ఆహారం తీసుకోవడంతో పాటు కాచిచల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. జాండీస్ వచ్చిన వారు నూను పదార్థాలు కాకుండా తొందరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని, వైద్యులు ఇచ్చిన మందులను వారం రోజులు వేసుకోవాలని సూచించారు.

మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వారం రోజుల పాటు గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, వీణవంక పీహెచ్‌సీ డాక్టర్ వరుణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూతురుకు ఘనంగా పెళ్లి చేసి అత్తారింటికి సాగనంపే క్రమంలో తల్లి గుండెపోటుతో మృతి

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: కూతురుకు ఘనంగా పెళ్లి చేసి అత్తారింటికి సాగనంపే క్రమంలో తల్లి గుండెపోటుతో మృతి చెందింది. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కామేపల్లి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం? అబ్బాసుపురం తండాలో బానోతు మోహన్ లాల్, కల్యాణి అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు కూతురు సింధు ఉంది. టేకులపల్లి మండలం కొత్తతండాకు చెంది యువకుడితో తన కుమార్తె పెళ్లిని ఘనంగా జరిపించింది. ఆదివారం సాయంత్రం కూతురు అప్పగింతల కార్యక్రమం జరుగుతుండగా తల్లి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో చనిపోయిందని పరీక్షించిన వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.

## కందకుర్తి త్రివేణి సంగమం వద్ద పరవాళ్ళు తొక్కుతూ ఉగ్రరూపం దాల్చి గోదావరి

హైదరాబాద్ ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి పరవాళ్ళు తొక్కుతూ ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తున్నది. మన రాష్ట్రంలో సంగారెడ్డి ప్రాంతంలో ఎక్కువ వర్షం కురవడంతో సింగూరు ప్రాజెక్టు నుండి దిగున ఉన్నటువంటి నిజాంసాగర్లోకి వాటర్ వదలడంతో నిజాంసాగరు నిండుకొని గేట్లు మంజీర నది ద్వారా వదలడంతో కందకుర్తిలో త్రివేణి సంగమం వద్ద గంటకు నీటి వేగం పెరుగుతున్నది. మరో పక్కన జిల్లాలు కురుస్తున్నటు వంటి వర్షాలకు హరిద్ర నది ద్వారా మీరు గోదావరిలో కలుస్తున్నాయి మంజీరా హరిద్ర ద్వారా వస్తున్న టువంటి నీటి వేగం మరొక పక్కన మహారాష్ట్రలో ఎగువన ఉన్నటువంటి పలు ప్రాజెక్టుల ద్వారా వదిలినటు వంటి నీటి తో నిండుగా గోదావరి ప్రవహిస్తున్నది. అల్లి సాగర్ ద్వారా రెండు గేట్లు ఎత్తివేయడంతో రెంజల్ మొండి వాగు నిండుగా ప్రవేశించి హరిద్ర ద్వారా గోదావరిలో కలుస్తున్నాయి. గోదావరి నిండుగా ప్రవహించడంతోని అటువైపు ఎవరు వెళ్లకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి తీర ప్రతాల ఉన్నటువంటి వ్యవసాయ భూములకు పనుల కోసం ప్రజల వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. గోదావరి తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష

తిరుపతి, ఆగష్టు 18:తిరుమల లో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్ఓ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనం లో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు:

రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాల సమర్పణ.

సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం.

రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈవో ఆదేశం.

అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని ఆదేశం.

ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని ఆదేశం.

ఆలయంలో, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసులతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈవో ఆదేశం.

తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం.

ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజినీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, గార్డెన్ విభాగం అలంకరణలు, శ్రీవారి సేవకుల సేవలు, మీడియా ఉ సోషల్ మీడియాలో ప్రచారం, మేఐ హెల్ప్ యూ సెంటర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, టీటీడీ అండ్ ఏపీఎస్ఆర్టీసీ తరపున రవాణా సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చ జరిగింది.

ఈ సమావేశంలో టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, ఇతర టీటీడీ, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం, అధికారుల బాధ్యతరాహిత్యంతోనే ఆరుగురి మృతి : ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్, ఆగష్టు 18: ప్రభుత్వం, అధికారుల బాధ్యత రాహిత్యంతోనే రామాంతపూర్‌లో ఆరుగురి మృతి చెందారనిమాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

విద్యుత్ షాక్ ఘటన జరిగిన రామంతపూర్‌లో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్ హబ్సిగూడ, ఓల్డ్ రామం తపూర్‌లలో మృతుల కుటుంబాలను పరామర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో భవిష్యత్ ఉన్న యువకుల మృతి చాలా బాధాకరం అన్నారు. అధికారులకు ఎన్ని సార్లు విర్యాదు చేసిన పట్టించుకోలేదు.

ప్రమాదం జరిగిన తర్వాత ఆఘమేఘాల మీద విద్యుత్ తీగలను మార్చారన్నారు. ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన కట్టుకోవాలి.. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి



కరీంనగర్, ఆగష్టు 18: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.

ఇళ్ల నిర్మాణాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసిందని, అందుకు అనుగుణంగా లబ్ధిదారులు త్వరితగతిన కట్టుకోవాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే వెంట వెంటనే బిల్లులు వస్తున్నట్లు తెలిపారు.

ఇంటి నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని చౌక ధరలకు ఇప్పించేందుకు ఎమ్మెల్యే విజయ రమణారావు అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చొప్పరి రాజయ్య, ఊడిగా సదయ్య, కందుల సదాశివ్ , తాళ్లపల్లి శ్రీనివాస్ , సిరిసేటి రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్.. అలాస్కా భేటీపై నేతల చర్చ..!



న్యూఢిల్లీ, ఆగష్టు 18:రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం గురించి ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా పుతిన్‌తో జరిగిన సంభాషణ గురించి వెల్లడించారు. ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి సమాచారాన్ని తెలియజేసినందుకు పుతిన్‌కు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో భారత్ అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని.. రాబోయే రోజుల్లో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆగస్టు 15న అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే.

ఈ భేటీలో కాల్పుల విరమణపై చర్చించారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ అమలుపై ఏకాభిప్రాయానికి రాలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారతదేశంపై 50 శాతం సుంకం విధించిన సమయంలో సమావేశం జరిగింది. సుంకాలపై భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.

అగ్రరాజ్యం చర్యలు అన్యాయం, అసంబద్ధమని పేర్కొంది. అయితే, జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రష్యా అధ్యక్షుడు, ప్రధాని మోదీ మధ్య జరిగిన సంభాషణలను పరిశీలిస్తే.. అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రష్యా భారత్‌తోనే ఉందని స్పష్టంగా తెలుస్తున్నది.

పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారత్‌పై తాను విధించిన 25 శాతం అదనపు సుంకం ప్రభావం కనిపించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక సందర్భాల్లో చెప్పారు. పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో అలాస్కా సమావేశం తర్వాత భారతదేశం అతిపెద్ద ఎగుమతి కేంద్రం (అమెరికా)తో వాణిజ్య వివాదం మరింత కొనసాగే అవకాశం ఉంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఒక ప్రశ్నకు సమాధానంగా భారత్‌పై మరిన్ని సుంకాలు విధించాల్సి వస్తే.. తాను ఖచ్చితంగా చేస్తానని, అలా చేయాల్సిన అవసరం లేకపోవచ్చునని పేర్కొన్నారు.

# శాఖాపరంగా తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే..

## - మంత్రి గుమ్మడి సంధ్యారాణి

అమరావతి ఆగస్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అల్లూరి, మన్యం జిల్లా కొండచర్యల సమస్యలపై ఐటిడిఎ పివోలను అప్రమత్తం చేశామని ఎపి మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. వర్షాలు ఎక్కువగా ఉంటే పాఠశాలలకు సెలవులు పొడిగిస్తామని అన్నారు. అల్లూరి, మన్యం జిల్లాల్లో కలెక్టర్లకు ఆదేశాలిచ్చి చర్యలు తీసుకున్నామని, ఉత్తరాంధ్ర భారీ వర్షాలపై ప్రభుత్వం సమీక్షిస్తోందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వి ా డ ి య ా త ్లో మాట్లాడుతూ..శాఖాపరంగా తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందేనని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు ఏడాది కాలంలో తగ్గించామని, దాదాపు రూ. 1,300 కోట్లు రహదారుల అభివృద్ధికే చేపట్టామని అన్నారు. 3 ఏళ్లలో గిరిజన ప్రాంతాల్లో మెజారిటీ రహదారులను అభివృద్ధి చేస్తామని సంధ్యారాణి పేర్కొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా ఘోర రోడ్డు ప్రమాదం...

## -ఆర్టీసి బస్సు, వ్యాన్ ను ఢీకొని ముగ్గురు మృతి

అమరావతి ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం మండిపల్లి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసి బస్సు, వ్యాన్ ను ఢీకొని ముగ్గురు మృతి చెందారు. మరో ఐదుగురుకి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తిరుమల నుంచి బళ్లారి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# ఫిట్ ఇండియా మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, ఫిట్ ఇండియా కోసం తమ వంతు కృషి చేయాలని పౌరులకు డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపు



న్యూఢిల్లీ, ఆగష్టు 18:కేంద్ర యువజన వ్యవహారాలు ఢ క్రీడలు మరియు కార్మిక ఢ ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ గుజరాత్‌లోని పాలిటానాలోని తన స్వగ్రామం హనోల్ నుండి ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ చొరవలో పాల్గొనడం ద్వారా చురుకైన జీవనశైలిని అలవర్చుకోవాలని పౌరులందరికీ స్పష్టమైన పిలుపునిచ్చాడు.

డిసెంబర్ 2024లో మంత్రి ప్రారంభించిన ఈ సైక్లింగ్ చొరవను ఇప్పటివరకు 46,000 కంటే ఎక్కువ ప్రదేశాలలో నిర్వహించారు, మొత్తం 8 లక్షలకు పైగా వ్యక్తులు పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత భారతదేశాన్ని నిర్మించాలనే తన లక్ష్యాన్ని కొనసాగిస్తూ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నేడు దేశవ్యాప్తంగా 5000 ప్రదేశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ భాగస్వామ్యంతో 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' ప్రత్యేక ఎడిషన్‌ను నిర్వహించింది. దాదాపు 3000 నమో ఫిట్ ఇండియా క్లబ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

గ్రామాలలోని తోటి పౌరులు ఫిట్ ఇండియా మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కార్బన్ క్రెడిట్ ఫీచర్‌ను ఉపయోగించుకోవాలని డాక్టర్ మాండవియ కోరారు.

"ప్రతి ఒక్కరూ ఫిట్ ఇండియా మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, సైకిల్ తొక్కడం ద్వారా పనికి వెళ్లడం లేదా గ్రామం చుట్టూ తిరగడం ద్వారా ఎంత కార్బన్ ఆదా అవుతుందో తనిఖీ చేయాలని నేను కోరుతున్నాను. ఈ యాప్ అభివృద్ధి చేయబడింది, ఇది మీ ఆరోగ్యం గురించి, హృదయ స్పందన రేటుకు పట్టే దూరం మరియు సమయం నుండి, మరియు ఒకరి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి ఉపయోగపడే ఇతర పారామితుల వరకు అన్ని సమాచారాన్ని మీకు అందిస్తుంది. సైక్లింగ్ ఊబకాయంతో పోరాడటానికి ఒక గొప్ప సాధనం మరియు కాలుష్యానికి పరిష్కారం. ప్రతి ఒక్కరూ మా ఫిట్ ఇండియా ఆదివారాలు ఆన్ సైకిల్ ఉద్యమంలో భాగం కావాలని నేను కోరుతున్నాను, "అని డాక్టర్ మాండవియ హనోల్‌లో అన్నారు.

ఢిల్లీలో, 1200 మందికి పైగా ఉత్సాహభరితమైన సైక్లిస్టులు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం చుట్టూ తిరిగారు మరియు డాక్టర్ శిఖా గుప్తా నిర్వహించిన రోప్ స్కిప్పింగ్ కార్యకలాపాలతో పాటు జుంబా, ధ్యానం మరియు యోగా సెషన్‌లలో పాల్గొనడం ఆనందించారు. ఇంకా, ఫెన్సర్లు నజియా షేక్ మరియు బెని క్యూభా సైక్లింగ్ ఉద్యమానికి తమ మద్దతును ప్రతిజ్ఞ చేశారు, ఊబకాయం మరియు వాయు కాలుష్యం యొక్క చెడు ప్రభావాల గురించి టైర్ 1 మరియు టైర్ 2/3 నగరాల్లో చాలా అవసరమైన అవగాహనను వ్యాప్తి చేయడంలో దాని పాత్రను హైలైట్ చేశారు.

ఇంత పెద్ద జనసమూహంతో సైక్లింగ్ చేయడం నాకు ఇదే మొదటి అనుభవం. ఇందులో భాగం కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఊబకాయం, వాయు కాలుష్యం వంటి జీవనశైలి వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ ఒక గొప్ప చొరవ. జుంబా, యోగా, రోప్ స్కిప్పింగ్ నుండి బ్యాడ్మింటన్, నెట్ క్రికెట్ మొదలైన వివిధ శారీరక కార్యకలాపాలను ప్రజలు ఒకే చోట ఆస్వాదించడాన్ని చూడటం చాలా ఆనందంగా ఉంది. ఉదయం అధిక శక్తితో ప్రారంభమైంది మరియు ఫిట్‌గా మరియు ఆరోగ్యంగా ఉండటానికి మనం చురుకైన జీవనశైలిని అవలంబించాలనే సందేశం అందరికీ స్పష్టంగా ఉంది, "అని ఫెన్సింగ్‌లో జాతీయ క్రీడల పతక విజేత బెని క్యూభా అన్నారు.

ఇంతలో, రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ నుండి 100 మందికి పైగా రైడర్లు పాటియాలా లోకోమోటివ్ వర్క్స్ లో ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్స్‌లో చురుకుగా పాల్గొన్నారు. ప్రస్తుతం ఖజచిలో జరుగుతున్న ఇండియన్ రైల్వేస్ సైక్లింగ్ శిక్షణ శిబిరంతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ విజయవంతమైన కార్యక్రమం శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా, దాని అథ్లెట్లు మరియు ఉద్యోగులలో ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంలో RSPB యొక్క అచంచలమైన నిబద్ధతను కూడా ప్రతిబింబిస్తుంది.

# అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డ్‌కు ఆర్థిక సాయం అందజేత



కరీంనగర్, ఆగష్టు 18: అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డ్ శివకుమార్ కి జిల్లా పోలీస్ యంత్రాంగం అండగా నిలిచి ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని ఎస్పీ మహేష్ బీ గీతే అన్నారు. జిల్లాలో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్ కి జిల్లా పోలీస్ యంత్రాంగం బాసటగా నిలిచి స్వచ్ఛందంగా రూ.55వేలు జమచేసి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే చేతుల మీదుగా శివకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు యాదగిరి, రమేష్, శివకుమార్ కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని హంగులతో సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్



మహబూబ్‌నగర్, ఆగష్టు 18:జిల్లాలో రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు అన్ని హంగులతో వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు.

ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ప్రారంభించే విధంగా మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని దాదర్ పల్లి వద్ద నిర్మించిన 715 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు విద్యుత్, నీటి కనెక్షన్లు, పెయింటింగ్ పనులలను పూర్తి చేయాలని ఆదేశించారు.

నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ పునః పరిశీలించుకుని లబ్ధిదారుల మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డీఈ కాశీనాథ్, ఈఈ పీఆర్ దామోదర్, విద్యుత్ శాఖ డీఈ తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# 2040 నాటికి చంద్రుడిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తాం : జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 18:2040 నాటికి భారత వ్యోమగామి చంద్రుడిపై కాలుమోపి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తాడని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ దిశగా దేశంగా వేగంగా అడుగులు వేస్తోందని.. అంతరిక్ష రంగంలో ఇది మరో మైలురాయిగా నిలువనుందన్నారు.

లోక్‌సభలో వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్రపై చర్చ జరిగింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత తొలి వ్యోమగామి ? 2047 నాటికి విక్షిత్ భారత్ కోసం అంతరిక్ష కార్యక్రమం కీలక పాత్ర' అనే అంశంపై చర్చను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ అంతరిక్ష యాత్ర ప్రణాళికలో భాగంగా తొలుత 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. 'వ్యోమిత్ర' అనే రోబోటిక్ మిషన్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

ఇక 2027లో గగన్‌యాన్ మిషన్ ద్వారా భారత తొలి మానవ అంతరిక్షయాత్ర నిర్వహించనున్నట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. పూర్తిగా భారత్ అభివృద్ధి చేసిన స్వదేశీ మిషన్ అవుతుందన్నారు. భవిష్యత్తులో భారత్‌కి సొంత అంతరిక్ష కేంద్రం అవసరం ఉంటుందని కేంద్రం గుర్తించిందని.. 2035 నాటికి 'భారత్ స్పేస్ స్టేషన్' నిర్మాణం పూర్తి చేరయనున్నట్లు జితేంద్ర సింగ్ వెల్లడించారు.

ఇది పరిశోధనలు, అంతరిక్ష ప్రయోగాలకు కేంద్ర బిందువుగా మారనుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై కాలుమోపి సగర్వంగా భారత జెండాను ఎగురవేస్తారన్నారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక అంతరిక్ష రంగంలో పలు సంస్కరణలు తీసుకువచ్చారన్నారు.

లోక్‌సభలో జితేంద్ర సింగ్ మాట్లాడుతుండగా.. బిహార్ ఓటరు జాబితాలో సవరణలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాల నినాదాలు చేశారు. వారి నిరసనల మధ్య ప్రసంగం కొనసాగుతుండగానే ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శలు చేశారు. 'దేశం అభివృద్ధి చెందడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదు' అని రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ మాత్రం వ్యోమగామి శుక్లా ఘనతను ప్రసంశించారు. శుక్లా ఐఎస్ఎస్‌లో చేపట్టిన ప్రయోగాలు మానవాళికి ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. అయితే, సభలో ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. సభ్యులు ఎక్కువగా అర్థవంతమైన ప్రశలు అడిగితేనే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్న ఆయన.. సభను అర్ధాంతరంగా నిలిపివేసే చర్యలు ప్రజాస్వామ్యానికి అనుకూలంగా ఉండవంటూ స్పీకర్ ఓం బిర్లా చురకలంటించారు. ప్రతిపక్షాల తీవ్ర నిరసనల కారణంగా సభ వాయిదా పడడంతో చర్చ అసంపూర్తిగా ముగిసింది.

# ఉమ్మడి మెదక్‌లో దంచికొట్టిన వాన

మెదక్, ఆగష్టు 18:ఉమ్మడి మెదక్ జిల్లాలో కుండపోత వర్షంతో జన జీవనం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. పలు చోట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు కొట్టుకుపోవడంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలు, వరదలో పలు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయి. భారీ వర్షాలు, వరదలో పలు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయి. హల్దీ ప్రాజెక్టు ఉధృతితో కుప్పులపల్లి, హకీంపేట మధ్య నిలిచిన రాకపోకలు. టేక్మాల్ మండలం బోడ్మట్‌పల్లి వద్ద పొంగుతున్న పెద్దవాగు. దీంతో బోడ్మట్‌పల్లి-మెదక్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. టేక్మాల్ మండలం దన్నూరా వద్ద చెరువకట్టపై వరదతో నిలిచిన రాకపోకలు.అల్లాదుర్గంలో ఒట్టికుంట చెరువు కట్ట తెగడంతో పొలాల్లోకి వరద. సుమారు 200 ఎకరాల్లో పంట నీటమునిగింది. నీలకంటిపల్లి, అల్లాదుర్గం రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉసిరికపల్లి, గూడూరు, గంగయ్యపల్లి, గుండ్లపల్లి చెరువులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో వాగులు, అలుగులు పొంగుతున్నాయి.

## రాకపోకలకు అంతరాయం..

శివ్వంపేట మండలం పాంబండ వద్ద భారీ వరదకు నూతనంగా నిర్మించిన డబుల్ రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ఉసిరికపల్లి, వెల్దుర్తి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోతుల బొగుడ వద్ద కల్వర్టు తెగడంతో రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. బిజిలీపూర్ వాగు ఉధృతితో గంగాయిపల్లి-బిజిలీపూర్ మధ్య రాకపోకలు బందయ్యాయి. నర్సాపూర్ మండలం ఖాజీపేటలో మోతుకు కుంటకు మరోసారి గండిపడింది. రెండు రోజుల క్రితం గండిపడటంతో రెవెన్యూ సిబ్బంది, నీటిపారుదల అధికారులు మరమ్మతులు చేశారు. అయితే తాజాగా పడిన వర్షానికి మరోసారి అదేచోట గండపడటంతో నీరు వృథాగా పోతున్నది.

జలదిగ్బంధంలో ఏడుపాయల ఆలయం

ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా సింగూరు ప్రాజెక్టు నుంచి 5 గేట్లు ఎత్తి 50వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో మెదక్ జిల్లా నాగ్సాన్‌పల్లి గ్రామ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని మాత ఆలయం గత నాలుగు రోజులుగా పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. నదిలో నీటి ప్రవాహం మరింత పెరిగి,ఏడుపాయల గుండా పొంగిపొర్లడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. ప్రధాన ఆలయం లోపలికి వరద నీరు చేరింది. భక్తులు దర్శనం చేసుకోవడానికి వీలు లేకపోవడంతో అధికారులు తాత్కాలికంగా ఆలయాన్ని మూసివేశారు. ప్రస్తుతం భక్తులు ఆలయ రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయం ముందు ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నది దృశ్యాలను భక్తులు చూసి ఆశ్చర్యపోతున్నారు. భద్రత చర్యల్లో బాగంగా ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నది పరిసరాలకు ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## వర్షపాతం ఇలా..

ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదయింది. సిద్దిపేట జిల్లా గౌరారంలో అత్యధికంగా 23.5 సెం.మీ. వర్షపాతం నమోదయింది. ములుగులో 18.6, బేగంపేటలో 16.2, అంగడి కిష్టాపూర్‌లో 14.1, ఇస్లాంపూర్‌లో 17.8, కౌడిపల్లిలో 17.2, చిన్నశంకరంపేటలో 16.4, దామరంచలో 15.8, మాసాయిపేటలో 14.8, కంగ్టిలో 16.6, కల్హేర్ 11.9, కడ్పాల్ 10.6, అన్నసాగర్‌లో 10.3 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

# భూమి విషయంలో దౌర్జన్యం.. ప్రాణహాని ఉందని బాధితుల ఆందోళన



ఆదిలాబాద్, ఆగష్టు 18:తమ సొంత భూమిని ఆక్రమించుకునేందుకు దౌర్జన్యానికి పాల్పడుతున్న వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కేంద్రానికి చెందిన జనప అల్లిక అనే మహిళ ఆందోళన వ్యక్తం చేసింది. శివారు సర్వే నెంబర్ 213 లోని రెండు ఎకరాల తమ భూమికి సంబంధించి సోమవారం ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి గోడును వెల్లబుచ్చుకుంది.

భూమికి సంబంధిన పత్రాలు, సాగు తామే చేసుకుంటున్నామని వెల్లడించారు. డబ్బుల కోసం మల్లమ్మ అనే మహిళతో కలిసి భూమయ్య అనే వ్యక్తి తమ భూమిని ఆక్రమించాలని చూస్తున్నాడని ఆరోపించారు. వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని వాపోయారు. వారికి స్థానిక నాయకులు కుర్మ నర్సయ్య, లంక లక్ష్మణ్ అండగా నిలిచి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

భూమి గొడవకు సంబంధం లేని గ్రామ పెద్ద మనుషులు, మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, స్థానికులు రత్నం లక్ష్మణ్, గోమాస సుధాకర్, కవితపై తప్పుడు ఆరోపణలు చేశారని వెల్లడించారు. రెండెకరాల భూమి తమ సొంతమని, ఎవరికీ సంబంధం లేదని స్పష్టం చేశారు. తమను బెదిరిస్తున్నారని వారి నుంచి రక్షణ కల్పించాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆమె కోరారు.

# ప్రజలంతా ఎక్కడికక్కడ నిలదీస్తారు జాగ్రత్త..

హైదరాబాద్, ఆగష్టు 18: బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కాంట్రాక్టర్లు మరోసారి ఆందోళనకు దిగారు. కమీషన్లు ఇచ్చిన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు క్లియర్ చేస్తూ.. చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్‌లోని సీఎం రేవంత్ రెడ్డి చాంబర్ ముందు బిల్లుల కోసం నిరసన చేపట్టారు. 20 నెలల్లోనే రూ.2లక్షల కోట్లకుపైగా అప్పులు చేసిన రేవంత్ సర్కార్.. చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా వేధించడం దుర్మార్గమని మండిపడ్డారు.

సెక్రటేరియట్‌లో కాంట్రాక్టర్ల ధర్నాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు స్పందించారు. రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చని అభిప్రాయపడ్డారు. మొన్న కమీషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని తెలిపారు. నేడు అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ముందు కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారని పేర్కొన్నారు.

కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమీషన్లు దండుకుంటున్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందని హరీశ్‌రావు తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. ఒక మిషన్ లేదు, విజన్ లేదు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది ఒక్కటే.. టార్గెట్ కమీషన్ అని విమర్శించారు. ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే ప్రజలంతా ఏకమై ఎక్కడిక్కడ నిలదీస్తారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# పొంగి పొర్లుతున్న వాగులు.. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య రాకపోకలు బంద్

ఆదిలాబాద్, ఆగష్టు 18:మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుభీర్ మండలంలో చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు నిండి ప్రవహిస్తున్నాయి. దీంతో మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దులోని బెల్గాం తండా వద్దలో లెవెల్ వంతెన కోత గురి కావడంతో దాని పైనుండి వరద నీరు ప్రవహిస్తోంది. ఈ కారణంగా మహారాష్ట్ర, తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయాయి. వరదల వల్ల రహదారులు జలమయమయ్యాయి.మండలంలోని బెల్గాం తండా వద్ద గల బ్రిడ్జి పై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.

నిఘ్వా, గోడపూర్, మార్లగొండ, కుభీర్ నుంచి పార్డి బీ వెళ్లే రహదారిలో ఒర్రెలు, వాగులు నిండిపోయాయి. ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎంపీవో మోహన్ సింగ్, ఎస్సై కృష్ణారెడ్డి, తహసీల్దార్ శివరాజ్, అధికారుల బృందం బెల్గమ్ తండా వద్ద బ్రిడ్జిని సందర్శించి పరిశీలించి సూచికలు ఏర్పాటు చేశారు. అవతలి పక్క గ్రామాల ప్రజలకు బ్రిడ్జి పైనుంచి ఎవరు వెళ్లొద్దని సమాచారం అందించారు.అన్ని గ్రామాల కార్యదర్శులకు అప్రమత్తంగా ఉండాలంటూ ఎంపీడీవో సాగర్ రెడ్డి ఎంపీవో మోహన్ సింగ్ అలర్ట్ చేశారు. పశువులను మేపేందుకు వెళ్లొద్దని, చేపలు పట్టేందుకు ఎవరు చెరువులు, వాగుల్లోకి వెళ్లవద్దని గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. వర్షాలు ఇంకా రెండు మూడు రోజులు కురుస్తున్నాయన్న వాతావరణ శాఖ సమాచారం మేరకు పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.

# రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 30-40 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా, 6 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ చేయించుకునే వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేయనున్నట్లు రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీపీ, షుగర్, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు, ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్‌పై కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు జాగృతి కల్పించడానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సేవాభావంతో గ్రామాల్లో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి సహకరించే కార్యక్రమాల్లో యువత కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరానికి మంచి స్పందన లభించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రేకుర్తి కంటి దవాఖాన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నరసయ్య హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్ ట్రెజరర్ తోట శేఖర్ చార్టెడ్ అధ్యక్షుడు గోస్కుల రవి, రోమాల ప్రవీణ్, అడ్డిక జైపాల్ రెడ్డి, దాన తిరుపతి, పసుల అంజయ్య, గోపు రమేష్, సుంకరి నరేందర్,

# నేతాజీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 18:(నేటినిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులుఅర్పించారు.

వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు.

నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలక రమేష్, కట్కూర్ శ్రీనివాస్, మైలారపు రాము, చింతల్ ఠానం రాజు, సయ్యద్ సాబీర్, సింగిల్ విండో డైరెక్టర్ తోట రాజు,

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

## -ఇందిరా మహిళా శక్తి పథకంలో 20 వేల కోట్ల నిధులు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 18:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో గల శ్రీనివాస సూపర్ మార్కెట్ ను ఆయన సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని సూచించారు. అలాంటి వారికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందించేందుకు సహకరిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో సుమారు 20 వేల కోట్ల నిధులతో మహిళలను మహారాణులు చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలను లక్ష అధికారులు చేయడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు సబ్సిడీ రూపంలో రుణ సౌకర్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన అందించే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వేములవాడ పట్టణంలో పెద్ద ఎత్తున కార్పొరేట్ స్థాయిలో సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేసిన యజమాని శ్రీనివాసు ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగరం వెంకటస్వామి, కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ మన్నన్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహర్ పాషా లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2028 అసెంబ్లీ ఎన్నికల వరకు ఎంఐఎంను కరీంనగర్లో బలోపేతం చేయడమే లక్ష్యం

## 500మందితో ఎంఐఎంలో చేరిన మాజీ కార్పొరేటర్ ఆరిఫ్..

### సాలార్ చౌక్లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్



కరీంనగర్, ఆగస్టు 17:-రాబోయే మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం పార్టీ అన్ని అస్త్రశస్త్రాలతో పోటీకి సన్నద్ధంగా ఉందని, రెడీ కరీంనగర్ అంటూ యువత ఎంఐఎంలో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఆదివారం నగరంలోని సాలార్ చౌక్ లో ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఖాన్ పుర మాజీ కార్పొరేటర్, తెలంగాణ హజ్ కమిటీ మాజీ మెంబర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆరిఫ్ అహ్మద్, తన 500 మంది అనుచరులతో ఎంఐఎం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ఆరిఫ్ కు, అతడి అనుచరులందరికీ గులాం అహ్మద్ హుస్సేన్ ఆకుపచ్చ కండువా కప్పి సాలార్ చౌక్ లో ఎంఐఎంలోకి ఆహ్వానించారు. సాలార్ చౌక్ నుంచి పాదయాత్రగా ఖాన్ పుర రోడ్డు మీదుగా క్రిస్టల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కు వందలాది మంది జనంతో ర్యాలీగా తరలివచ్చారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఖాన్ పుర మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, గతంలో ఎంఐఎం పార్టీలో చేరుతానని, ఎంఐఎం సిద్ధాంతాలకు, పార్టీ విధివిధానాలకు ఆకర్షితుడై గత ఆరు సంవత్సరాల క్రితం అర్జీ పెట్టుకున్నాడని, ఆరిఫ్ అర్జీ అంశాన్ని తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆరిఫ్ ను పార్టీలోకి తీసుకునే అంశంపై ముందుగా నగరంలోని ఎంఐఎం పార్టీ వివిధ డివిజన్ల మెజారిటీ అధ్యక్షుల అభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ఆరిఫ్ ను పార్టీలోకి తీసుకునే విషయాన్ని నగర కమిటీలో కూలంకషంగా చర్చించాక, మెజారిటీ డివిజన్ల అధ్యక్షులు అభిప్రాయంతో, నగర కమిటీ సభ్యులు, పార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లాక, ఆరిఫ్ ను ఎంఐఎంలోకి తీసుకోవాలని గత 15రోజుల క్రితం తమ అధినేత ఒవైసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, అనంతరం ఈరోజు ఆరిఫ్ ను ఎంఐఎం లోకి చేర్చుకోవడం జరిగిందన్నారు. ఆరిఫ్ ఎంఐఎంలో చేరడంతో కార్ఖానా గడ్డ ప్రాంతంలో, ఎంఐఎం మరింత బలీయమైన శక్తిగా రూపాంతరం చెందిందన్నారు. గత 5సంవత్సరాలుగా పార్టీని దశలవారీగా నగరంలో నిర్మాణం చేస్తూ...40డివిజన్లలో ఎంఐఎం ను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని అత్యధిక డివిజన్లలో గెలిపించి, 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి కరీంనగర్లో ఎంఐఎం పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. సాలార్ చౌక్ నుంచి క్రిస్టల్ కన్వెన్షన్ వరకు దారి పొడవునా జనప్రవాహంలా మారింది. ఆరిఫ్ చేరికతో ఎంఐఎం పార్టీలో నూతన ఉత్తేజం కనిపించింది. ఉమ్మడి జిల్లాలోని మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల, గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి ప్రాంతాల నుంచి ఎంఐఎం పార్టీ నాయకులు ఈ చేరికల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫీజ్ యూసుఫ్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, ఖాజా మజారోద్దీన్, తాజుద్దీన్, సాజిద్, అసదుల్లా బేగ్, మాజిద్ హుస్సేన్ తో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీకి ఒకినావ అధినేత వసంత్ కుమార్ శుభాకాంక్షలు

కరీంనగర్, ఆగస్ట్ : 18:కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రూరల్ కార్యాలయములో ఇటీవల నూతనంగా ఏసీపీ బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్ ని ఒకినావా కరాటే సంస్థల అధినేత, చీఫ్ ఇన్ స్ట్రక్టర్, ఎగ్జామినర్ సీనియర్ కరాటే శిక్షకులు కె వసంత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనముగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏసీపీ విజయ్ కుమార్ కు పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ అధ్వరంలో నేతాజీ వర్ధంతి



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోనేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రావల్లి శ్రీధర్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అహింస వాదంతోనే కాకుండా సాయుధ పోరాటంతో బ్రిటిష్‌వారిని గడగడలాడించిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అనికొనియాడారు. వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా కృష్ణ సామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, అందం నర్సయ్య, బోనాల శివ, మల్లేశం, రేగుల శ్రీకాంత్, రేగుల రాజ్కుమార్, దేవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# లా ట్రోబ్ యూనివర్సిటీ, ఐఎఫ్ఎఫ్ఎమ్ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని

## ఆమిర్ ఖాన్‌తో కలిసి సాంస్కృతిక, పరిశోధనా భాగస్వామ్యం



హైదరాబాద్, ఆగష్టు 18: లా ట్రోబ్ యూనివర్సిటీ, ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ (ఎఈఈట) మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యంలో భాగంగా, భారత సినిమా పురోహితుడు మానవతావాది ఆమిర్ ఖాన్, లా ట్రోబ్ ఛాన్సలర్ జాన్ బ్రంబీ తో కలిసి భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

లా ట్రోబ్, భాగస్వామ్యం గత 16 సంవత్సరాలుగా కొనసాగుతోంది. భాగస్వామ్యాలు ఆవిష్కరణలు: ఆమిర్ ఖాన్‌తో కలిసి భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం అనే ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమ నేతలు, పరిశోధకులు సాంస్కృతిక ప్రముఖులు మెల్బోర్న్‌లో సమావేశమై, భాగస్వామ్యాలు ఎలా సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయో చర్చించారు. ఈ కార్యక్రమంలో లా ట్రోబ్ యూనివర్శిటీ ఖాన్ పానీ ఫౌండేషన్ యొక్క సామాజిక శక్తిమంతీకరణ, సుస్థిర వ్యవసాయం, నీటి సంరక్షణ ఆహార భద్రత లక్ష్యాలపై దృష్టి సారించబడింది. ఈ ప్రఖ్యాత కార్యక్రమంలో ఛాన్సలర్‌తో పాటు విక్టోరియన్ మంత్రి నాటలీ సులేమాన్ , సామ్యుక్త ప్రభుత్వ సహాయ మంత్రి జూలియన్ హిల్ ఫెడరల్ టిమ్ వాట్స్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో లా ట్రోబ్ యూనివర్శిటీ చేసే పరిశోధనల్ని ప్రదర్శించారు.

వాటిలో పాల నాణ్యత పెంచే అగ్రిగల్చర్ టెక్నాలజీలు, నీటి నాణ్యత పర్యవేక్షణకు అడ్వాన్స్‌డ్ సెన్సార్ రోబోటిక్స్, క్లీన్ రివర్ గంగా ఇనిషియేటివ్ వంటి కమ్యూనిటీ ఆధారిత ప్రణాళికలు ఉన్నాయి. భారత్ ఆస్ట్రేలియాల మధ్య వ్యవసాయ వ్యాపార సరఫరా గొలుసుల బలపరిచే ప్రయత్నాలూ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు భారతదేశంలోని ఎండలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో పానీ ఫౌండేషన్ చేసే నీటి నిర్వహణ, సుస్థిర వ్యవసాయ అభ్యాసాలకు సమానంగా ఉంటాయి."భారతదేశంతో లా ట్రోబ్ యూనివర్శిటీ కలిగి ఉన్న దీర్ఘకాలిక, విభిన్న భాగస్వామ్యాల పట్ల మేము గర్విస్తున్నాం,"అని ఛాన్సలర్ జాన్ బ్రంబీ అన్నారు."ఐఐఎఫ్ఎమ్ 16 ఏళ్ల భాగస్వామ్యం భారత ఉపఖండంతో ఉన్న మమ్మల్ని మరింత బలపరిచే పరిశోధనా సంబంధాలు గ్లోబల్ ఎంగేజ్‌మెంట్, సాంస్కృతిక మార్పిడి సామాజిక ప్రభావం పట్ల ఉన్న మమ్మల్ని కట్టుబాటును ప్రతిబింబిస్తున్నాయి. ఈ కార్యక్రమం ఆ విలువల గొప్ప ప్రదర్శన."ఐఐఎఫ్ఎమ్‌డైరెక్టర్ మితు భౌమిక్ కూడా ఈ సందర్భంగా స్పందించారు:"భారత స్వాతంత్ర్య దినోత్సవం గర్వం ఏకత్వానికి సంకేతం. మాతో భాగస్వామిగా ఉన్న లా ట్రోబ్ యూనివర్సిటీతో కలసి దీన్ని జరుపుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమం సినిమా, విద్య కమ్యూనిటీ అభివృద్ధి మధ్య ఉన్న భాగస్వామ్యపు స్ఫూర్తిని చక్కగా వ్యక్తం చేసింది."

# విద్యార్థి దశ నుంచి సాంస్కృతి, సాంప్రదాయాలు అలవర్చుకోవాలి

ఆదిలాబాద్, ఆగష్టు 18:విద్యార్థి దశ నుంచే సాంస్కృతి సాంప్రదాయాలనుఅలవర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విట్టల్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో తీజ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో తీజ్ బుట్టలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడాలు, సాంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ ఆడే విశ్వనాథ్, వార్డెన్ పవర్ వనిత, ఉపాధ్యాయులు వసంత్, శంకర్, రాజేశ్వర్, నీలయ్య, నూర్ సింగ్, రాజ్యలక్ష్మి, ప్రకాష్, రాజశేఖర్, పండిత్ సింగ్, విజయ, సరిత, విద్యార్థులు ఉన్నారు.

# నేతాజీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 18:(నేటినిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులుఅర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలక రమేష్, కట్కూర్ శ్రీనివాస్, మైలారపు రాము, చింతల్ ఠానం రాజు, సయ్యద్ సాబీర్, సింగిల్ విండో డైరెక్టర్ తోట రాజు,

# బొగ్గు గనుల తవ్వకం విధుల్లో మహిళలు

న్యూఢిల్లీ, ఆగష్టు 18:కోల్ ఇండియా (సీఐఎల్) మహిళల నిర్వహణలో తన తొలి ఔషధశాల సేవలను బిలాస్‌పూర్‌లో గల సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (ఎస్ఈసీఎల్)కు చెందిన వసంత్ విహార్ డిస్పెన్సరీలో గత నెల 14న ప్రారంభించింది. ఈ డిస్పెన్సరీలో పనిచేసే సిబ్బంది అంతా మహిళలే. వీరు ఆరోగ్య సంరక్షణకు సంబంధించి అన్ని సేవలను అందిస్తున్నారు.

పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలను కల్పించాలన్న మా కట్టుబాటును మరింత పక్కాగా అమలుచేయాలనే ఉద్దేశంతో మహిళల నాయకత్వంలో అనేక ముఖ్య కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. దీని ద్వారా సంస్థాగత శ్రేష్ఠత్వానికి ఊతాన్నివ్వడంతో పాటు బొగ్గు రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, వారికి దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక, ప్రణాళిక విభాగాలు తదితర విభిన్న రంగాల్లో నాయకత్వ అవకాశాలను కల్పించాలన్నదే మా నిబద్ధత.

దీనికి అదనంగా, ఎన్ఎల్‌సీ ఇండియా (ఎన్ఎల్‌సీఐఎల్) కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాలుపంచుకొంటోంది. మహిళలను గనుల్లోనూ పని చేయడానికి నియమించింది.

ఈ సంస్థలో 190 మంది గని తవ్వకం పనుల్లో చేరారు.

48 మంది అధికారి పదవుల్లో ఉన్నారు. ఈ సంస్థ తన చరిత్రలో మొట్టమొదటి సారి బొగ్గు తవ్వక కార్యకలాపాల్లో మహిళలకు స్థానం కల్పించింది. ఇది పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలను కల్పించాలన్న సంస్థ నిబద్ధతలో ఒక ముఖ్య ఘట్టానికి సూచికగా నిలిచింది.

తొమ్మిది కీలక పదవుల్లో.. సర్వేయర్లు, మైనింగ్ సర్దార్లతో పాటు ఓవర్‌మెన్ వంటి ముఖ్య పదవుల్లో కూడా.. మహిళలను నియమించారు.

ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి రాజ్యసభలో ఈ రోజు ఒక ప్రశ్నకు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

# కులులో వర్ష బీభత్సం.. భారీగా విరిగిపడ్డ కొండచరియలు..

న్యూఢిల్లీ, ఆగష్టు 18: రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటం , ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. దీంతో వందలాది రోడ్లు బ్లాక్ అయ్యాయి. వెయ్యికి పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి.

తాజాగా హిమాచల్‌లో మరో సారి వర్షం బీభత్సం సృష్టించింది. కులు జిల్లాలో కురిసిన కుంభవృష్టికి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. కులులోని అతుల్-లార్జిసోంజ్ మార్గంలో విరిగిన కొండచరియల కారణంగా దాదాపు 15 పంచాయతీలకు ఈ రోడ్డుతో సంబంధాలు తెగిపోయాయి. చండీగఢ్-మనాలీ జాతీయరహదారిపై చాలాచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. బజౌరా చెక్‌పోస్టు వద్ద పెద్దసంఖ్యలో ప్రయాణికుల వాహనాలు నిలిచిపోయాయి. కసోల్-కులూ మార్గాన్ని కూడా మూసివేశారు. ఆకస్మిక వరదలకు అనేక చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. ఇక ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు సహా దాదాపు 355 రోడ్లు బ్లాక్ అయ్యాయి. మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. అక్కడ ఔఈ21 సహా 202 రోడ్లు మూతపడ్డాయి. ఆ తర్వాత కులులో ఔఈ305 సహా 64 రోడ్లు బ్లాక్ అయినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తెలిపింది. సిర్మౌర్ (28), కాంగ్రా (27), చంబా (9), సిమ్లా (8), ఉనా (7), లాహౌల్-స్పితి (6), కిన్నౌర్ (2, ఔఈ5 సహా), బిలాస్‌పూర్, హమీర్‌పూర్‌లలో ఒక్కొక్కటి చొప్పున ప్రభావితమయ్యాయి. 1,000కి పైగావిద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కులులో 557 ట్రాన్స్‌ఫార్మర్లు, మండిలో 385, లాహౌల్-స్పితిలో 112 పనిచేయడం లేదు. నీటి సరఫరా పథకాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండిలో 44, కులులో తొమ్మిది దెబ్బతిన్నాయి. జూన్ 20 నుంచి రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, ప్రమాదాల వల్ల 261 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో 136 మంది వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాల్లో మరణించగా.. మిగతా 125 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు.

# ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేసేందుకు వివిధ చర్యలు చేపడుతున్న ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 18:ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు చేపట్టింది. ఎంఎస్ఎంఈలకు సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు 1.7.2020 నుంచి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అమల్లోకి వచ్చింది.

ప్రాధాన్య రంగ రుణం (పీఎస్ఎల్) ప్రయోజనాన్ని పొందేందుకు అనధికార సూక్ష్మ పరిశ్రమ (ఐఎంఈ)లను అధికారిక పరిధిలోకి తీసుకురావడానికి ఉద్యమ్ అసిస్ట్ ప్లాట్‌ఫామ్ (యూఏపీ)ను ప్రారంభించారు.

రిటైల్, టోకు వర్తకులను 2.7.2021 నుంచి ఎంఎస్ఎంఈల పరిధిలోకి తీసుకువచ్చారు.ఎంఎస ఈలకు రూ. 2 లక్షల కోట్ల అదనపు రుణాలు అందిం చేం దుకు, ఉపాధి అవకాశాలను విస్తరిం చేందుకు అవసరమైన రూ. 9,000 కోట్ల నిధులతో క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని సవరించారు. 18 రకాల వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్న సంప్రదాయ చేతివృత్తులు, కళాకారు లకు సమగ్ర ప్రయోజనాలను అందిం చేందుకు 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని 17.09.2023న ప్రారంభించారు. పెద్ద యూనిట్లుగా ఎదిగేందుకు అవకాశమున్న ఎంఎస్ఎంఈల్లో రూ.50,000 కోట్లను ఈక్విటీ ఫం డింగ్ చేసేందుకు సెల్ఫ్ రిలయంట్ ఇండియా (ఎస్ఆర్ఐ) నిధిని ఏర్పాటు చేశారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com